# Visit of Chief of the Army Staff and Foreign Secretary to Myanmar

October 03, 2020

---

## మయన్మార్‌లో సైనిక దళాల ప్రధానాధికారి మరియు విదేశాంగ కార్యదర్శి పర్యటన

అక్టోబర్ 03, 2020

సైనిక దళాల ప్రధానాధికారి (ఆర్మీ చీఫ్) జనరల్ ఎం.ఎం. నరవనే, పీవీఎస్ఎం, ఏవీఎస్ఎం, ఎస్ఎం, వీఎస్ఎం, ఏడీసీ మరియు భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా 4-5 అక్టోబర్ 2020 తేదీల్లో మయన్మార్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా మయన్మార్ స్టేట్ కౌన్సెలర్ డా ఆంగ్ సాన్ సూ కీ మరియు మయన్మార్ సాయుధ దళాల కమాండర్-ఇన్-చీఫ్ సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హ్లాయింగ్‌లను కలుసుకోనున్నారు.

భారత్-మయన్మార్ సంబంధాలు చరిత్రాత్మక, బహుముఖ మరియు పరస్పర విశ్వాసం అలాగే గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. భారత్ తన 'పొరుగుకు తొలి ప్రాధాన్యం' మరియు 'యాక్ట్ ఈస్ట్' పాలసీలకు అనుగుణంగా మయన్మార్‌తో సంబంధాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇటీవలి కాలంలో వాణిజ్యం, అభివృద్ధి ప్రాజెక్టులు, ఇంధనం, సామర్థ్యాల పెంపు, రక్షణ మరియు భద్రత ఇంకా ప్రజల మధ్య సంబంధాలు సహా అనేక రంగాల్లో ఇరు దేశాలు తమ సహకారాన్ని పటిష్టం చేసుకున్నాయి.

ప్రస్తుతం కోవిడ్-19 పరిస్థితులు కొనసాగుతున్న కారణంగా, ఇరు దేశాల మధ్య కొన్ని ప్రత్యక్ష సంప్రదింపులు జరిగాయి. ఇప్పుడున్న ద్వైపాక్షిక సంబంధాల సమీక్ష మరియు పరస్పర ప్రయోజనాలు కలిగిన రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఈ పర్యటన దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 03, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.